రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 71. చిన్నిపాపా! అమ్మ కంటిపాపా!

ప॥ చిన్నిపాపా! అమ్మ కంటిపాపా!

అమ్మ మాట వినవమ్మా చక్కని పాపా! ॥చిన్ని॥

చ॥1 పలక బలపాల నింక పట్టుకోవే

పలుకు పలుకు అక్షరాలు చిలకరించవే

మథనంలో అమృతాన్ని సాధించవే

ఉదయంలా వెలుగుదారి సాగిపోవే ॥చిన్ని॥

చ॥2 అబలవన్న తలపున అణగారిపోకు

విద్యలేని బలిపశువై వ్యథను చెందకు

అందరికీ చదువన్నది దివ్య ధనమే

ఎదగాలి నీ భవిత జయకేతనమై ॥చిన్ని॥

చ॥3 తడి ఆరని కన్నులకు జ్యోతి ఒక్కటే

తరతరాల ఆశలకు మంత్ర మొక్కటే

నిత్య సత్య సాధనము నీతి ఒక్కటే

అజ్ఞానం తొలగించే విద్య నేర్పుటే ॥చిన్ని॥